



సిరిసిల్ల టౌన్: 3వ వార్డులో ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ కళ; మంత్రి కేటీఆర్‌కు మద్దతు ప్రకటిస్తున్న భవన నిర్మాణ కార్మిక సంఘ సభ్యులతో బీఆర్‌ఎస్‌కేవీ నాయకులు, సిరిసిల్లలో మాట్లాడుతున్న బంజారా సేవాసంఘం జిల్లా అధ్యక్షుడు అజ్మీరా రాజునాయక్

# మంత్రి కేటీఆర్‌కే పట్టం కడుదాం

- లక్షకుపైగా మెజార్టీ అందిద్దాం
- సెస్ చైర్మన్ చిక్కాల రామారావు
- బీఆర్‌ఎస్ నాయకుల ఇంటింటా ప్రచారం
- రామన్నకు సబ్బండ వర్గాల మద్దతు





సిరిసిల్ల రూరల్: కస్బెకట్కూర్‌లో మాట్లాడుతున్న సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర నేత నాగరాజు సమక్షంలో మద్దతు తెలుపుతున్న చీర్లవంచ సీనియర్ సిటిజన్ సభ్యులు, బస్వాపూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నేతలు

సిరిసిల్ల రూరల్, నవంబర్ 25: సిరిసిల్ల అభివృద్ధి ప్రదాత, మంత్రి కేటీఆర్‌కే పట్టం కడుదామని సిరిసిల్ల సెస్ చైర్మన్ చిక్కాల రామారావు పిలుపునిచ్చారు. శనివారం స్వగ్రామమైన తంగళ్లపల్లి మండలం కస్బెకట్కూర్‌లో భారీ ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. రాష్ట్రంలో రాబోయేది బీఆర్‌ఎస్ సర్కారే అని, మళ్లీ కేసీఆర్ సారే సీఎం అవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. దేశంలోనే సిరిసిల్లను ఆదర్శంగా నిలబెట్టిన మంత్రి కేటీఆర్‌కు లక్షకుపైగా మెజార్టీని కానుకగా అందిద్దామని పిలుపునిచ్చారు. గ్రామంలోని ఓట్లన్నీ గంపగుత్తగా నవంబర్ 30న కారు గుర్తుకు ఓటేసి కేటీఆర్‌ను గెలిపించాలని కోరారు. ఎంపీపీ పడిగెల మానస మాట్లాడుతూ మూడోసారి అధికారంలోకి రాగానే మహిళలకు సౌభాగ్యలక్ష్మి కింద రూ. 3వేలు, 400కే సిలిండర్, కుటుంబానికి రూ.5లక్షల బీమా, రూ.15లక్షల కేసీఆర్ భరోసా, రేషన్‌కార్డు ఉన్నవారికి సన్నబియ్యం, రైతుబంధు, ఆసరా ఫించన్ల పెంపు చేస్తారన్నారు. ఇక్కడ సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు వేణుగోపాలరావు, వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, మాజీ సర్పంచులు పొన్నం లక్ష్మణ్, పొన్నం మంజుల, జూపల్లి వెంకట్రావు, చీమల ప్రశాంత్, సందీప్‌రావు, కిషన్, దేవయ్య ఉన్నారు.

### కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలే

కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని తంగళ్లపల్లి ఎంపీపీ పడిగెల మానస కోరారు. తంగళ్లపల్లిలో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటా తిరుగుతూ కారు గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. ఏఎంసీ చైర్ పర్సన్ పూసపల్లి సరస్వతి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మాట్ల మధు, మండలాధ్యక్షుడు వలకొండ వేణుగోపాలరావు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు చెన్నమనేని వెంకట్రావు, సర్పంచ్ అంకారపు అనిత, ఎంపీటీసీ కోడి అంతయ్య, ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు పెద్దూరి తిరుపతి, పడిగెల రాజు, పుర్మాణి రాంలింగారెడ్డి, అంకారపు రవీందర్, బీఆర్‌ఎస్ టౌన్ అధ్యక్షుడు బండిజగన్, ప్యాక్స్ వైస్ చైర్మన్ వెంకటరమణారెడ్డి, జంగపల్లి శేఖర్, సల్లంగుల బాలకృష్ణ, క్యారం జగత్, చందు, సద్ది రోజా, సాహేద బేగం, నస్రీన్, అనిల్‌గౌడ్, పరశురాములు, భిక్షపతి, ఎండీ హమీద్, జగత్, దొంతినేని చంద్రారావు, తాండ్ర రవీందర్‌రావు, నులుగొండ శ్రీనివాస్, కర్నె బాలయ్య, మహేశ్, శోభన్, లక్మారెడ్డి, శ్రీనివాస్, రాంరెడ్డి ఉన్నారు.

తంగళ్లపల్లి మండలం రాళ్లపేట, మండెపల్లిలో డైనమిక్ ఫౌండేషన్ సభ్యులు ఇంటింటా మ్యానిఫెస్టో పత్రాలను అందిస్తూ, కేటీఆర్‌ను గెలిపించాలని కోరారు. చైర్మన్ దుబ్బాక రమేశ్, శ్రీనివాస్ ఎంపీటీసీ బైరి నేని రాము ఉన్నారు.

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడు, చంద్రంపేట, జ్యోతినగర్, ముష్టిపల్లి, పెద్దూరు, సర్దాపూర్, బోనాల, చిన్నబోనాల, జగ్గరావుపల్లె, సర్దాపూర్, డబుల్ బెడ్రూం ఇళ్ల సముదాయాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారం చేశారు. ఇక్కడ ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ వొజ్జల అగ్గిరాములు, విజయ డెయిరీ జిల్లా అధ్యక్షుడు దడిగెల శ్రావణ్‌రావు, సింగిల్‌విండో చైర్మన్ జీల కిషన్ యాదవ్, కౌన్సిలర్లు లింగంపల్లి సత్యనారాయణ, భూక్యా రెడ్యానాయక్, పోచవేణి సత్య, పోచవేణి ఎల్లయ్య యాదవ్, పాతూరి రాజిరెడ్డి, కల్లూరి లత, మధు, ఒగ్గు ఉమారాజేశం, బుర్ర లక్ష్మి, మాజీ ఎంపీటీసీ బుర్ర మల్లికార్జున్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ ఎరవెల్లి వెంకటరమణారావు, బీఆర్‌ఎస్ నేతలు గంద్ర రమేశ్‌రావు, జూపల్లి శ్రీనాథరావు, షేక్‌అలీ, బాలరాజుగౌడ్, మేడుదుల దేవయ్య, తిరుపతినాయక్, బూర నరేశ్‌కుమార్, గుగ్గిల్ల అజయ్, బూర తిరుపతి, ప్రభుదాస్, కోల నర్సయ్య, వీరగోని శ్రీనివాస్‌గౌడ్, షేక్ అలీ, భాస్కర్‌రెడ్డి ఉన్నారు.

### సంపూర్ణ మద్దతు పలకడం హర్షణీయం

మంత్రి కేటీఆర్‌కు ఎన్నికల్లో ప్రజల నుంచి అపూర్వ స్పందన వస్తున్నదని, కులమతాల భేదాలు లేకుండా అన్ని వర్గాలు సంపూర్ణ మద్దతు పలుకుతుండడం హర్షణీయమని సిరిసిల్ల సెస్ చైర్మన్ చిక్కాల రామారావు అన్నారు. శనివారం తంగళ్లపల్లి మండలం చిన్నలింగాపూర్‌లో యాదవ సంఘ అధ్యక్షుడు ఎల్లం బొల్లవేని యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి కేటీఆర్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. అనంతరం యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు మీరాల భాస్కర్ యాదవ్, స్థానిక ప్రజాప్రతినిధులు, నేతల సమక్షంలో ఏకగ్రీవ తీర్మాన పత్రాలను సెస్ చైర్మన్ చిక్కాల రామారావుకు అందజేశారు. అదే విధంగా మండెపల్లి లోని కేసీఆర్‌నగర్ (డబుల్ బెడ్రూం ఇళ్ల సముదాయం) లోని చైతన్య డిసెబుల్ వెల్ఫేర్ సొసైటీలోని దివ్యాంగుల కుటుంబసభ్యులు (350 మంది) కేటీఆర్‌కే సంపూర్ణ మద్దతు తెలుపుతూ తీర్మానం చేసి, సెస్ చైర్మన్, మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్నకు అందజేశారు. ఈ సందర్భంగా సెస్ చైర్మన్ మాట్లాడుతూ నవంబర్ 30న గంపగుత్తగా తమ ఓట్లు కారు గుర్తుకు ఓటేసి, కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ కొడూరి భాస్కర్‌గౌడ్, సర్పంచ్ మాసిరెడ్డి అవినాశ్‌రెడ్డి, ఎంపీటీసీ బైరినేని రాము, జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మీరాల భాస్కర్‌యాదవ్, మహిమల మోహన్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ శ్యాగ దేవేందర్, ఏనుగు రాజేశ్వర్‌రావు, రేగుల అనిల్‌కుమార్, భిక్షు, వర్కల మల్లేశం, వెంకటేశ్, రామచంద్రం, ఎల్లారెడ్డి, కిషన్‌రెడ్డి, చిరంజీవి, కట్ట రవికుమార్, కొత్త సంతోష్‌కుమార్, నాగనాథ్, నూతి అయోధ్య, బాల మహేశ్, ఆంజనేయులు, లక్ష్మణ్‌చారి, లత, పద్మ, కొక్కుల మహేశ్, శేఖర్, శ్రీధర్, యాదవ సంఘం సభ్యులు ఉన్నారు.

### సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యుల మద్దతు

తంగళ్లపల్లి మండలం చీర్లవంచలో సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు 54 మంది మంత్రి కేటీఆర్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. శనివారం సమావేశమైన వారు బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర నేత జక్కుల నాగరాజు యాదవ్ సమక్షంలో మంత్రి కేటీఆర్‌కు మద్దతు తెలుపుతున్నట్లు తీర్మానం చేశారు. చీర్లవంచలో ఆక్వాహబ్, ఆక్వా యూనివర్సిటీ ఏర్పాటు చేయబోతున్నారని, పదివేల మందికి యువకులకు ఉపాధి కల్పిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జక్కుల రవీందర్, గ్రామాధ్యక్షుడు బియ్యాల కొండల్‌రావు, ఉపసర్పంచ్ కొగిలంచ బ్రహ్మం, గంగు పరశురాములు, రాజు, దేవయ్య, దేవరాజు , ఏఎంసీ డైరెక్టర్ తిరుపతి, సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు ఏనుగుల వెంకటి, వేల్పుల భూమయ్య, రౌతు హన్మాండ్లు, నలువాల రాజిరెడ్డి, ఉమ్మారెడ్డి లచ్చిరెడ్డి, బక్కయ్య, లచ్చయ్య, పరశురాములు, రాజయ్య, కనకయ్య ఉన్నారు.

### అభివృద్ధి ప్రదాతను గెలిపించుకుందాం


సిరిసిల్ల టౌన్, నవంబర్ 25: మంత్రి కేటీఆర్ నాయకత్వంలో సిరిసిల్ల అభివృద్ధిలో రాష్ట్రంలోనే అగ్రభాగాన నిలిచిందని, మరింత అభివృద్ధి కోసం మరోసారి కేటీఆర్‌నే గెలిపించుకుందామని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ అన్నారు. సిరిసిల్లలో బీఆర్‌ఎస్ నేతలు పట్టణాధ్యక్ష్యుడు జిందం చక్రపాణి ఆధ్వర్యంలో మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. మూడో వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ గడపగడపకూ వెళ్లి ప్రచారం చేశారు. ఆయా వార్డులో మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు కమిటీల అధ్యక్షులు, బీఆర్‌ఎస్ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. స్థానిక భవన నిర్మాణ సంక్షేమ సంఘం నాయకులు మంత్రి కేటీఆర్‌కు మద్దతు ప్రకటిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఇక్కడ బీఆర్‌ఎస్‌కేవీ జిల్లా అధ్యక్షుడు వెంగళ శ్రీనివాస్ తదితరులున్నారు.

### రామన్నకే బంజారాల మద్దతు


మంత్రి కేటీఆర్‌కే సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు అజ్మీరా రాజునాయక్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వరాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం గిరిజనుల సంక్షేమానికి విశేష కృషి చేస్తున్నదన్నారు. సిరిసిల్లలో గిరిజన భవనం ఏర్పాటుకోసం ఎకరం స్థలంతో పాటు రూ.కోటీ పది లక్షలు కేటాయించిందని తెలిపారు. గిరిజన విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌ను కాంక్షిస్తూ గిరిజన డిగ్రీ కళాశాల, గిరిజన మహిళా హాస్టల్ మంజూరు చేసిందని పేర్కొన్నారు. తండాలను గ్రామపంచాయితీలుగా అభివృద్ధి చేసిందని, దీంతో గిరిజన బిడ్డలు 3వేల మందికి పైగా సర్పంచ్‌లయ్యారని తెలిపారు. ఆరు శాతం ఉన్న రిజర్వేషన్లను పది శాతం పెంచిన గొప్ప నేత కేసీఆర్ అని కొనియాడారు. సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. గిరిజన విద్యార్థులకు విదేశీ విద్యలో ప్రోత్సాహకంగా రూ.20లక్షలు విద్యానిధి పథకం ద్వారా అందిస్తున్నారన్నారు. గిరిజనుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి అండగా నిలిచే అవకాశం వచ్చిందన్నారు. కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించడంలో బంజారా సేవా సంఘం సభ్యులంతా సైనికుల్లా పనిచేస్తామని స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యుడు తిరుపతినాయక్, కార్యదర్శి తిరుపతినాయక్, ప్రభునాయక్, పుణ్యానాయక్, శంకర్‌నాయక్, భూక్యా దేవీలాల్ నాయక్, భాస్కర్‌నాయక్, సీత్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్ ముమ్మర ప్రచారం

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 25: మండలంలోని ఆయా గ్రామాల్లో జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, ఎంపీపీ పిల్లి రేణుక, ఏఎంసీ చైర్మన్ ఎలుసాని మోహన్, సెస్ డైరెక్టర్ వర్స కృష్ణహరి, వైస్ ఎంపీపీ కదిరె భాస్కర్, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి గడపగడపకూ తిరిగి కేటీఆర్‌కు మద్దతుగా ఓటు అభ్యర్థించారు. కారు గుర్తుకే ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ నాయకులు ఇల్లెందుల గీతాంజలి, ల్యాగల సతీశ్‌రెడ్డి, ఇల్లెందుల శ్రీనివాస్‌రెడ్డి, బొమ్మనవేణి సత్యం, మొడ్సు దేవారెడ్డి, నీరటి రాజం, గడ్డి నవీన్, వంగ శివరాం, రజినీకాంత్, జలేఖా ఉన్నారు.


సిరిసిల్ల రూరల్: తంగళ్లపల్లిలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ మానస, నేతలు


మండెపల్లిలో ప్రచారం చేస్తున్న డైనమిక్ ఫౌండేషన్ సభ్యులు


కొనుగోలు కేంద్రంలో ప్రచారం చేస్తున్న సింగిల్‌విండో చైర్మన్ బండి దేవదాస్‌గౌడ్